క్రీడలతో మానసికోల్లాసం

● ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు ఆరోగ్యంగా ఉంటామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పాతర్లపల్లి హైస్కూల్లో ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ ఆటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయి కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మైలపల్లి కామరాజు, గురాన మానస, మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, ఎంఈఓలు త్రినాథరావు, లావణ్య, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాయకులు మహంతయ్య, లోలుగు కృష్ణ, జగ్గరోతు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని 26 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఫరీదుపేట, బొంతలకోడూరు, చిలకపాలెం తదితర గ్రామాల్లో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి,



ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

కుప్పిలిలో స్టేట్ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, ఎచ్చెర్ల జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

లావేరులో..

ఎచ్చెర్ల, లావేరు: లావేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఎచ్చెర్ల మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లంకలపల్లి ప్రసాద్, ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ఏసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు, నాయకులు అలుపన నారాయణ రెడ్డి, బొంతు సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, లంకలపల్లి గోపి, దాశెట్టి తిరుపతిరావు, కింతలి రమేష్, చాంద్ బాష, ఇనుపకుర్తి సతీష్, ఎంపీడీఓ సురేష్, పలు పాఠశాలల నుంచి వచ్చిన పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

జి.సిగడాంలో..

జి.సిగడాం: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఆడుదాం-ఆంధ్రా పోటీలను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభించారు. సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ కీర్తి తవుడమ్మ, ఎంపీడీఓ కె.నిర్మల, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు, ఎంఈఓ అరసాడ రవి, పంచాయతీ కార్యదర్శి సాహు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. వెలగాడ, డీఆర్‌వలస, పెంట సచివాలయాల పరిధిలో ఆయా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు క్రీడా పోటీలను ప్రారంభించారు.



ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ సభ్యురాలు హేమమాలినీరెడ్డి

గార మండలంలో..

గార: మండలంలోని 26 సచివాలయాల పరిధిలో 'ఆడుదాం- ఆంధ్రా' కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. అంపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ గొండు రఘురాం, డీసీఎంఎస్ చైర్మన్‌లు పోటీలను ప్రారంభించారు. ముందుగా బ్యాడ్మింటన్‌లో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. కె.మత్స్యలేశంలోని బుద్ధా స్కూల్ ఎదురుగా ఉన్న ప్లే గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలను సర్పంచ్ బి.లలిత ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, ఎంపీడీవో సంజీవి రమణయ్య, పీఈటీలు పాల్గొన్నారు.



రణస్థలం: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఆరోగ్యం, ఆనందం కోసమే క్రీడలు

శ్రీకాకుళం రూరల్: ఆరోగ్యం, ఆనందం కోసమే క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు. సింగుపురం సచివాలయం పరిధిలో వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ ఎస్.వెంకట్రావు, ఎంపీడీవో రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, స్థానిక సర్పంచ్ గుండ ఆదిత్యనాయుడు, గుండ మోహన్, ఎంపీటీసీ సభ్యులు బగ్గు అప్పారావు, గుండ శంకర్, పంచాయతీ సెక్రటరీ రమేష్ ఉన్నారు.



జి.సిగడాం: వాలీబాల్ పోటీను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



గార: అంపోలులో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు



పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

ఎన్ని పార్టీలు కలిసినా జగనన్నకు ఎదురులేదు

● 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యం
● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: రానున్న ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసివచ్చినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతిలో ఓటమి పాలవ్వడం ఖాయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. టీడీపీ, జనసేనతోపాటు పలు పార్టీలు గుంపులుగా వస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. పేదలకు మేలు జరగకుండా ఉండేందుకు టీడీపీ, జనసేన నాయకులు.. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వీటిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు కలిసి తిప్పికొట్టాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేశారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకు 600 హామీలు ఇచ్చి, ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, స్థానిక సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటి సాయి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎర్నేన ప్రకాశరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్‌ఎంపీపీలు మీసాల సాధ్వీమణి, తోలేటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

5 లోగా సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం

రణస్థలం: అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన ప్రతి అంశాన్నీ పరిగణలోనికి తీసుకుని తుది ఓటర్ల జాబితా జనవరి 5వ తేదీ లోగా తయారు చేస్తామని ఎచ్చెర్ల నియోజకవర్గం ఎన్నికల పరిశీలన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 309 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ఓటర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామ సభలు నిర్వహించామన్నారు. కొత్తగా 7379 మందికి ఓటు హక్కు కోసం చేర్చామన్నారు. ఇప్పటివరకు వచ్చిన అభ్యంతరాల మేరకు మరణించిన ఓటర్లు 3,655, డబుల్ ఓటర్లు 629, మరోక పోలింగ్ కేంద్రానికి బదిలీ అయిన ఓటర్లు 5611 మంది, మరోక నియోజకవర్గానికి బదిలీ అయిన ఓటర్లు 187 మంది ఉన్నట్లు తెలియజేశారు. అర్హత కలిగిన యువతీ, యువకులు కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేయవచ్చారు. ఓట్ల తొలగింపులు మాత్రం జరగవన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌డీసీ పద్మావతి

ఘనంగా వీర్ బాల్ దినోత్సవం

శ్రీకాకుళం కల్చరల్:

గురుగోవింద్ సింగ్ కుమారులు బాబా పతేసింగ్, జురావర్ సింగ్ బలిదానానికి గుర్తుగా వీర్ బాల్ దినోత్సవాన్ని అరసవల్లిలోని బాలల సదనం, అనురాగ నిలయాల్లో మంగళవారం నిర్వహించారు. స్త్రీసంక్షేమ శాఖ పథక సంచాలకులు బి.శాంతిశ్రీ, జిల్లా బాలల రక్షణ అధికారి కె.వి. రమణ, మెట్ట మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బాలలకు పెయింటింగ్, డ్రాయింగ్, వ్యాసరచన, పాటలు, డ్యాన్సు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శాంతాకల్యాణ్ అనురాగ నిలయం డైరెక్టర్ పి.జగన్మోహనరావు, బాలల సదనం సూపరింటెండెంట్ పుణ్యవతి, మేట్రిన్ సుజాత ఉన్నారు.



అనురాగ నిలయంలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

'నానో టెక్నాలజీ' పుస్తకావిష్కరణ

టెక్కలి: నానో టెక్నాలజీపై టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట మారుతీప్రసాద్ రచించిన పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ది టెక్ట్స్ బుక్ ఆఫ్ నానో టెక్నాలజీ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. బీటెక్, డిగ్రీ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు శాంతికుమార్, రమణయ్య, పి.దినకర్, వై.లక్ష్మణరావు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

చింతామణికి బంగారు ఆభరణం వితరణ

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం, కవిటి గ్రామ దేవత చింతామణి అమ్మవారికి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ప్రశంసనీయమైనవని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. కవిటికి చెందిన బెందాళం బాలభాస్కరరావు తనతల్లి పేరిట తులం బంగారపు ఆభరణాన్ని అమ్మవారికి వితరణగా ప్రకటించారు. ఈ మేరకు చింతామణి అమ్మవారి ఆలయ కమిటీ పెద్దలసమక్షంలో దీన్ని మంగలవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు, పాండవ శేఖర్, ఆరంగి మధు, బాలక శ్రీనివాసరావు, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరంగి త్రివిక్రమరావు, జన్ని లోకనాథం, బావన రవి ఉన్నారు.



ఆభరణాన్ని అందజేస్తున్న బాలభాస్కరరావు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రీస్తు సందేశాన్ని ఇస్తున్న పాస్టర్

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అప్పర్ రూం చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చి పాస్టర్ కె.సుజ్ఞానరావు, కె.వెస్లీ సుజ్ఞాన్ క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. యువతీ యువకులు నృత్యాలు, ఆరాధన గీతాలను ఆలపించారు.

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి



పూజలందుకున్న విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో మార్గశిర మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

కార్యసిద్ధి ఆంజనేయస్వామికి పూజలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: ఫాజుల్‌బాగ్ పేటలోని సంజీవనీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రత్యేక అర్చనలు జరిగాయి. స్వామివారిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు



సంతోషిమాతకు హారతి ఇస్తున్న అర్చకుడు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషమాత అమ్మవారికి మార్గశిర పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, దశవిధ హారతులను ఇచ్చారు. కత్తెరవీధిలోని శ్యామా వార్తాలి సమేత శ్రీచక్ర మహామేరు సహిత రాజరాజేశ్వరి లలితా మహాత్రిపు సుందరిదేవి పీఠంలో కూడా పూజలు జరిగాయి.

కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ప్రిన్సిపాల్ కె.శివశంకర్, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాద్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ.. చార్లెస్ బాబేజీ జయంతి సందర్భంగా జనవరి ఏడో తేదీన జరగబోయే ఆక్సీ (ఏసీఎస్ఐ 2కె24) కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ ప్రాధాన్యతను వివరించారు. ఫెస్టులో వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కళాశాల కంప్యూటర్ విభాగ అధ్యాపకులు రామకుమార్, హరి మానస, లలిత, బీసీఏ విద్యార్థినులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రథమ చికిత్సపై శిక్షణ

శ్రీకాకుళం కల్చరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శాంతకల్యాణ్ అనురాగ నిలయంలో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 21 మంది అభ్యాసకులకు ధ్రువపత్రాలను నిర్వాహకులు మంగళవారం అందజేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ.. వలంటీర్లు ఆపత్కాలంలో వెంటనే స్పందించి సేవలందించాలన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి తనుజశ్రీ మాట్లాడుతూ.. నైపుణ్యాలు అలవర్చుకొని అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పాత్రుడు, కోఆర్డినేటర్ కె.సత్యన్నారాయణ పాల్గొన్నారు.



ధ్రువ పత్రాలతో శిక్షణ పొందిన అభ్యర్థులు

క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు

ఇచ్ఛాపురం: గ్రామీణస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. పురపాలకం సంఘ కార్యాలయం ఆవరణలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, ఎంపీపీ బోర పుష్ప, వైస్ ఎంపీపీ వివేకానంద, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, ఏఎంసీ బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తం, పార్టీ నాయకులు పిలక సంతోష్, పరపటి కోటి, చాట్ల తులసీదాస్, నీలాపు ఢిల్లీ, కారింగి మోహన్‌రావు, నర్తు ప్రసాద్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో సమన్వయకర్త పిరియా సాయి రాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు

ప్రతీ ధాన్యం గింజ కొంటాం

● జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: రైతులు ఖరీఫ్ సీజన్‌లో పండించిన ప్రతీ ధాన్యం గింజనూ కొనుగోలు చేసి అన్నదాతకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. జగతి రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ రైతు ఈ-క్రాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న మేరకు మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. దళారీల ప్రమేయం లేకుండా రైతుల బ్యాంకు ఖాతాలోకి అమ్మకం చేసిన ధాన్యానికి సరిపోయే నిధులు ప్రభుత్వం జమచేస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై రబీ ఆరుతడి విత్తనాల్ని పంపిణీ చేసినట్టు వ్యవసాయ సహాయకుడు శ్రీకల్యాణ్ తెలిపారు. కార్యక్రమంలో సోంపేట సబ్‌డివిజన్ ఏడీఏ జగన్మోహనరావు, వ్యవసాయాధికారులు బొర్ర నరసింహమూర్తి, సత్యన్నారాయణ, ఎంపీపీ కడియాల పద్మ, కడియాల ప్రకాష్, దేవరాజ్‌సాహూ, పూడి నేతాజీ, పూడి వరప్రసాద్, వై.నీలయ్య, ఎన్ని అశోక్, ఎస్‌పీ నారాయణ స్వామి, పీఎంతిలక్ ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

క్లుప్తంగా

మహిమ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థన చేస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

గార: మండల కేంద్రంలోని ఏసుక్రీస్తు మహిమ మందిరంలో వైఎస్సార్‌సీపీ యువనాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ ఉత్సవాల్లో భాగంగా బిషప్ వి.జాషువా సమక్షంలో ప్రార్థనలు జరిగాయి. ప్రపంచం శాంతిమయంగా ఉండాలని, అందరిలో ప్రేమ విస్తరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పిట్ట రమణ, బోర రమణ ఉన్నారు.

సూర్యనారాయణ మృతి తీరనిలోటు

గార: శ్రీకాకుళం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వైవీ సూర్యనారాయణ మరణం వైఎస్సార్‌సీపీకి తీరని లోటని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. సూర్యనారాయణ భౌతికకాయానికి మంగళవారం నివాళులర్పించారు. ఎంపీపీ గొండు రఘురామ్, పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, శిమ్మ ధర్మరాజు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో పలు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఓపీఆర్డీ కె.ఈశ్వరి తెలిపారు. మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. చిలకపాలెంలో రెండు, సంతసీతారంపురంలో ఒకటి, భగీరథపురంలో ఒకటి, డి.మత్స్యలేశంలో ఒకటి చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ నెల 29వ తేదీ లోగా దరఖాస్తులు స్వీకరణ, 30, 31 తేదీల్లో ఇంటర్వ్యూలు, జనవరి 1న నియామక పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు.

వంగవీటి రంగాకు ఘనంగా నివాళులు



మోహన్‌రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, నాయకులు

ఎచ్చెర్ల, లావేరు: మండలంలోని లావేరు గ్రామంలో వంగవీటి మోహన్‌రంగా వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. రంగా విగ్రహానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎచ్చెర్ల మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లంకలపల్లి ప్రసాద్, ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం



ఈవీఎంలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల, లావేరు: ఈవీఎంల ద్వారా ఓటు ఎలా వేయాలో ఓటర్లందరికీ అవగాహన ఉండాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు గ్రామంలో ఈవీఎంలపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. రెవెన్యూ సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లంకలపల్లి గోపి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామ సచివాలయంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం పంపిణీ చేశారు. ఈ ప్రభుత్వం రూ.25 లక్షల వ్యయ పరిమితికి ఆరోగ్యశ్రీ వైద్యం పెంచిందన్నారు. సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సీపాన అప్పారావు, గురుగుబెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతికి సంతాపం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గాలి కృష్ణారావు తల్లి చెంచమ్మ అనారోగ్యంతో మరణించారు. దీంతో ఆమె కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్లు బోర చంద్రకళ, బోనెల రాము, బడగల బళ్లయ్య, వల్లభ వైకుంఠరావు పాల్గొన్నారు.